# తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ సంబరాలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ప్రజా ప్రతినిధులు

**కడ్తాల్,ఆగస్టు 30 ప్రభాతవార్త :** గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించిన తీజ్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ సాంస్కృతిక ఆనవాయితీగా వస్తున్న ఆషాఢ మాసంలో తీజ్ పండగ ప్రపంచ దేశానికి ఆదర్శంగా తీసుకోవాలని పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో తీజ్ బంజారా పండగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో కనుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9 రోజులు సీత పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.పండగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకులు మహిళల చినలు పెద్దలు తారతమ్యం లేకుండా పెద్దలు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు సైతం వినూత్న రీతిలో తండా యువత పెద్దలకు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి మహిళలు తీజ్ పండుగ వేడుకలు సందర్భంగా చివరి రోజుకు ఆనందోత్సాహాలతో తండా వాతావరణం ఆటల, పాటల గిరిజన నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పండగ వేడుకల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు. తీజ్ వేడుకలు చూడటానికి తండోప తండాలుగా కదిలి రోడ్డు నిండి మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ దేశానికి తీజ్ పండుగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైనదని అన్నారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచానికి చాటిన లంబాడి ఆనవాయితీగా వస్తున్న మొలకల పండుగ తీజ్ ప్రపంచ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్లలు చిన్నలు, పెద్దలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పిల్లలు ఉయ్యాలలో ఆడుతూ ప్రత్యేక పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకున్నది. గోధుమలు చిన్న చిన్న బుడ్డిలలో మట్టి ఎరువు వేసి ప్రత్యేక పాటలు పాడుతూ రోజు మూడు పూటలు నీళ్లు పోస్తూ మొలకెత్తు మొలకలను తీజ్ అన్నారు. పండుగ కేవలం పెళ్లికాని ఆడపిల్లలు ప్రత్యేక ఉపవాసాలు ఉండి ఎంతోభక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సాహాలతో ఎంతో ఆకట్టుకున్నది. చిన్నలు, పెద్దలు తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాలతో మునిగితేలుతున్నారు. మొలకల పండగ వాతావరణంలో పది కాలాలపాటు గుర్తుండే విధంగా మారుమోగుతుందన్నారు. ఆయురారోగ్యాలతో వ్యవసాయ రంగంలో పాడిపంటలు అభివృద్ధి రావాలని ఆనాటి నుండి వస్తున్న చరిత్రాత్మకంగా లంబాడి తీజ్ పండగ ఎంతో పవిత్రమైనదని వారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కమ్లిమొత్యానాయక్, జడ్పీటిసిలు దశరథ్‌నాయక్, అనురాధ పత్యానాయక్, టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య మాజీ జడ్పీటిసి కండె హరిప్రసాద్, హన్మానాయక్, సర్పంచ్ తులసిరామ్ నాయక్, లక్ష్మినరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# నేటి నుంచి శ్రీరాఘవేంద్ర ఆరాధనోత్సవాలు

**కొడంగల్,అగష్టు 30 ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని బ్రహ్మణవాడీలో వెలసిన శ్రీరాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు గురువారం నుంచి 3 రోజుల పాటు కొనసాగనున్నట్లు శ్రీగురురాఘవేంద్ర సేవా సమితి సభ్యులు తెలిపారు.3 రోజుల పాటు ఘనంగా నిర్వహించే ఆరాధనోత్సవాల్లో భాగంగా గురువారం సుప్రభాత సేవతో మొదులుకొని పంచామృతాభిషేకం,అష్టోత్తర పారాయణం,తులసి అర్చన ప్రవచనాలు,భజన స్వామివారి పల్లకి సేవా,అష్టావధానం తదితర పూజా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.అలాగే శుక్రవారం స్వామివారి రథోత్సవం భక్తుల కొలాహలం మధ్య వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.శనివారం ఉత్సవాల ముగింపు రోజున భజన కార్యక్రమాలతో పాటు స్వామివారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకోవాలని డీడీఎన్ఎస్ జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారీ తెలిపారు.

# ఎఎన్ఎంల సమ్మె విరమణకు నేడు చివరి గడువు

-డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్
-హెల్త్ డైరక్టర్ నుంచి ఆదేశాలు జారీ
-ఎఎన్ఎంలు సమ్మెను విరమించి వెంటనే విధుల్లో చేరాలి
-సమ్మెను విరమించకుంటే మెమోలు,షాకాజ్ నోటీసులు జారీ తప్పదు
-డైరక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు సెకండ్ ఎఎన్ఎంలతో చర్చలకై కలెక్టరేట్‌లో అత్యవసర సమావేశం



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో సమ్మెలో ఉన్న ఎఎన్ఎంలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ వారితో చర్చలు జరిపిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30, ప్రభాతవార్త**

సమ్మెలో ఉన్న సెకండ్ ఎఎన్ఎంలు వెంటనే సమ్మెను విరమించి గురువారం వరకు విధుల్లో చేరాలని ప్రభుత్వం గడువు విధించిందని సమ్మెను విరమించకుంటే మాత్రం మెమోలు, షోకాజ్ నోటీసులు, ఉద్యోగ రద్దు లేఖలు ఇవ్వనున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ డైరక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు గత 14రోజుల నుంచి సమ్మెలో ఉన్న ఎఎన్ఎంలందరితో చర్చలు జరపాలని, డిమాండ్లను తెలుసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓకు సూచించటంతో ఆయన వారితో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డైరక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు సెకండ్ ఎఎన్ఎంలతో,కాంట్రాక్టు, ఇసి, 2వ,ఎన్‌యుహెచ్ఎం ఎఎన్ఎంలతో అత్యవసర సమావేశంను సుమారు 140మందితో ఆయన నిర్వహించారు. ముందుగా సెకండ్ ఎఎన్ఎంల సమస్యలను, వారి డిమాండ్లను సమ్మెలో ఉన్న ఎఎన్ఎంలు వివరించారు. డిమాండ్లను వివరిస్తూ తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయాలని, స్థూల జీతం డిఎ,హెచ్‌ఆర్‌ఎలతో అమలు చేయాలని, ఎంపిహెచ్ఎ (ఎఫ్) పరీక్ష నోటిఫికేషన్ రద్దు చేయాలని, ఎఎన్ఎం సిబ్బంది అందరికి ఆరోగ్యభీమా చేయాలని, డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న సిబ్బందికి మాత్రమే పరీక్షలు నిర్వహించాలని, మరణించిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా, మరణించిన వారి కుటుంబసభ్యునికి ఉద్యోగం,క్రమబద్ధీకరణ సాధ్యం కాకపోతే ఉద్యోగహామీ ఇవ్వాలని, పరీక్ష నోటిఫికేషన్‌లో వయస్సు సడలింపు, సేవలో ఉన్న వయస్సు దాటిన సిబ్బందికి న్యాయం చేయాలని, చాలా మంది సీనియర్ ఎఎన్ఎంలకు సిస్టమ్ పరిజ్ఞానం బాగ లేదు కాబట్టి సిబిటికి బదులుగ స్థానిక భాష,ఓఎంఆర్ ఆధారంగ పరీక్షను నిర్వహించాలని సమ్మెలో ఉన్న ఎఎన్ఎంలు డిమాండ్లను డిఎంఅండ్‌హెచ్ఓకు వివరించారు. దీనికి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ స్పందించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఎన్ఎంలకు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తుందని, ఎఎన్ఎంలలో దేశవ్యాప్తగ అత్యధిక వేతనంతో సహా ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష నోటిఫికేషన్ రద్దు చేయాలనే వారి డిమాండ్‌ను అంగీకరించటానికి, వారి సేవలను క్రమబద్ధీకరణ చేయటానికి ప్రభుత్వం సిద్దంగ లేదని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష కోసం ప్రభుత్వం ఎంపిక ఇచ్చిన సందేశాన్ని ఇంగ్లీష్, స్థానిక భాషలో నిర్వహిస్తామని అన్నారు. చివరిగ సమ్మెలో పాల్గొంటున్న అందరు ఎఎన్ఎంలు 24/48గంటలలోపు సమ్మెను విరమించుకుని విధుల్లో చేరాలని, లేకుంటే నిబంధనల ప్రకారం మెమోలు, షోకాజ్‌నోటీసులు, ఉద్యోగ రద్దు లేఖలు వంటి క్రమశిక్షణా చర్యలను తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. క్రమశిక్షణా చర్యలను నివారించటానికి తక్షణమే సమ్మెను విరమించి విధుల్లో చేరాలని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సమ్మెలో ఉన్న ఎఎన్ఎంలను ఆదేశించారు. ఆ తరువాత ఎఎన్ఎంలు అందరు సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు. దీనికి ఆయన సానుకూలంగ స్పందించినట్లు వారు తెలిపా రు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరటం జరుగుతుందని సమ్మెలో ఉన్న పలువురు ఎఎన్ఎంలు పేర్కొనటం జరిగింది.

# కోటమైసమ్మ తల్లి...కోరికలు తీర్చే తల్లి

- అంగరంగవైభవంగా ఆలయ పునఃప్రతిష్టాపన కార్యక్రమాలు
- హాజరైన అతిరథ నాయకులు, ప్రముఖులు, స్థానికులు
- మూడు రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన హోమాలు, ప్రతిష్టాపనలు
- నిత్య అన్నదానం చేసిన నవీన్ రెడ్డి భారీగా విరాళాలు ఇచ్చిన పట్టణ ప్రముఖులు



హోమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్‌రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.



ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహిస్తున్న వేద పండితులు

**షాద్‌నగర్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :**

అమ్మలను గన్న అమ్మ ఆది పరాశక్తి... ఆ అమ్మే నేడు సమస్త ప్రాణులకు మూలం... ఆ తల్లి దీవెనలు ఉంటే ఎంతటి వారైనా చల్లంగా ఉంటారు... పరాశక్తి అయిన అమ్మవారు వివిధ ప్రాంతాల్లో గ్రామ దేవతగా.. మైసమ్మ తల్లిగా... పోచమ్మ తల్లిగా... ఇలా వివిధ నామాలతో కొలువుదీరి తన బిడ్డలను చల్లంగా చూసుకుంటూ... ఊర్లోని ప్రజలను కాపాడుకుంటుంది...

ఆ ఆది పరాశక్తియే స్వయంగా షాద్‌నగర్ పట్టణ పరిధిలోని రైతు కాలనీలో అతిప్రాచీనమైన దేవాలయంలో కోటమైసమ్మగా వెలిసి ఇక్కడి ప్రాంత ప్రజలను చల్లంగా చూస్తుందని షాద్‌నగర్, ఫరూక్‌నగర్ జంట నగరాల ప్రజలు ప్రగాఢ నమ్మకం. ఇక్కడి మైసమ్మ తల్లి ప్రజలు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమని... తనను కొలిచే వారికి ఎల్లవేళాల కంటికీ రెప్పలా కాపాడుకుంటుందని ప్రజలు విశ్వసంగా పూజలు చేస్తు మొక్కులు తీర్చుకుంటున్నారు. అలాంటి విశ్వాసానికి నిదర్శంగా నిలిచిన షాద్‌నగర్ కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని పున:నిర్మించడానికి కాలనీ సంఘం నాయకులు ఖాజాపాష, శుక్రవర్ధన్‌రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ నాయకులు, కాలనీ వాసులు నడుం బిగించి ప్రజాప్రతినిధులు, దాతల సహాకారంతో ఆలయాన్ని అందం గా పున:నిర్మించారు. దీంతో మూడు రోజుల పాటు అంగరంగవైభవంగా ఆలయ పున: ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తూ హోమాలు, వ్రతాలు చేస్తున్నారు.

**400ఏళ్ల చరిత్ర అమ్మవారిది**

షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో కొలువైన కోటమైసమ్మ తల్లి సుమారు 400 వందల సంవత్సరాల క్రితం అప్పటి రాజు అయిన సవై వెంకట్‌రెడ్డి హయంలో ఇక్కడ వెలిసింది. అప్పటి నుంచి నేటి వరకు ఫరూఖ్‌నగర్ మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు నిత్యం పూజలు చేస్తు అమ్మవారిని కొలుస్తున్నారు. నిత్యం భక్తులు పెరుగుతుండటంతో ఆలయం పురాతనం అవుతుండటంతో ఆ కాలనీ వాసులు ఆలయ పున:ప్రతిష్టాపనకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం నుంచి ఆలయా పనులు చేపట్టి షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖుల సహాకారంతో దాతల ఔదార్యాంతో ఆలయాన్ని పున:ప్రతిష్టాపన చేసి నూతన హంగులతో తీర్చిదిద్దారు. ఇందుకు కాలనీ అభివృద్ధికమిటీ సభ్యులు ఖాజాపాష, శుక్రవర్ధన్ తదితరులు ఎంతో కృషి చేశారు.

**మూడు రోజుల పాటు విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమాలు**

పురాతన చరిత్ర కల్గిన అమ్మవారి ఆలయం నేడు అన్ని హంగులతో సిద్దమై గత మూడు రోజులుగా అమ్మవారి విగ్రహప్రతిష్టపన కార్యక్రమాలు, హోమాలు, యాగాలు వివిధ దైవ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి చాలా మంది భక్తులు ఆలయంలో జరుగుతున్న హోమంలో పాలు పంచుకుంటున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నేడు కోట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయ అభివృద్ధికి అధిక శాతం విరాళం అందజేసిన జిల్లా మాజీ వైస్ ఛైర్మన్ నవీన్‌రెడ్డి నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు దేవాలయానికి వచ్చిన భక్తులకు, ప్రజలకు అన్ని సౌకార్యాలు కల్పిస్తున్నారు.

**విగ్రహాప్రతిష్టాపనకు హాజరైన ప్రజాప్రతినిధులు**

ఎంతో ప్రాచీనమైన కోట మైసమ్మ ఆలయం పున:ప్రతిష్టపన జరుగుతుండటంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మాజీ మంత్రి పి.శంకర్‌రావు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి,షాద్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అందె బాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి పట్టణ పట్టణ ప్రట్టణ పురప్రముఖులు పాతూరి వెంకట్‌రావు, ప్రభుత్వ ప్లీడర్ కంచి రాజగోపాల్, న్యాయవాదులు మహేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# నేడు రక్షాబంధన్

-అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ



రాఖీల దృశ్యం



రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో రాఖీ విక్రయాలు జరుపుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ గురువారం ప్రజలు రాఖీ పండుగ (రక్షా బంధన్)ను ఘనంగ జరుపుకోనున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ వివిధ మండలాల్లో, గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో, పట్టణాల్లో, వార్డులలో ప్రజలు రాఖీ పండుగను ఘనంగ జరుపుకోనున్నారు. ఈ రాఖీ పండుగ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగ చెప్పవచ్చు. సోదర,సోదరీల అనుబంధాన్ని చాటటానికి రాఖీ పండుగను ప్రతి ఏటా జరుపుకోవటం జరుగుతుంది. రాఖీ పండుగను పురస్కరించుకుని అన్నా,తమ్ముల్లకు రాఖీలు కట్టటానికి అక్కా, చెల్లలు విచ్చేయటం ఆనావాయితీగ వస్తుంది. రాఖీ పండుగను ప్రజలు సాంప్రదాయ పండుగగా కన్నుల పండుగగా జరుపుకోవటం జరుగుతుంది. అన్నా,తమ్ముల మధ్య అక్కా, చెల్లల్ల ప్రేమానుబంధాలు మరింత బలపడటంతో పాటు ఆశీస్సులు దీవనలు పొందనున్నారు. అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి అనురాగానికి అద్దంపట్టే అపురూపమైన పండుగ రక్షా బంధన్‌గ చెప్పవచ్చు. తోబుట్టు బంధాన్ని పరిపుష్టం చేసే ఈ పండుగ గొప్పతనం భావితరాలకు చాటనుంది. కష్టసుఖాల్లో తోడుగ ఉంటారని బంధుత్వంతో పాటు ఆత్మీయ బంధం కలిగిన సోదర సోదరీమనులందరికి ఈ రాఖీ పండుగ ఆనందాన్ని అందిస్తుందని చెప్పవచ్చు. ఎపుడు సంతోషంగ ఉండాలని, ఆశీస్సులు, ప్రేమానురాగాలు ఉండాలని కొనసాగాలని అందరు కోరుకుంటు ఉంటారు. ఈ రాఖీ పండుగ ప్రేమానుబంధాలకు ప్రతీకగ నిలుస్తుందని అందరు బావిస్తారు. ప్రతి ఏటా రాఖీ పండుగను పురస్కరించుకుని దూరప్ర యాసాలకు ఓర్చి సోదరులను కలుసుకోవటానికి సోదరీమణులు ఆతృతతో వచ్చి రాఖీలు కట్టటం, ఆత్మీయబంధాన్ని చాటుకోవటం జరుగుతుందని చెప్పవచ్చు.

# యాచారంలో ఉపాధి హామీ పథకంపై ఓపెన్ ఫోరం



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

**యాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త**

యాచారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఎంపిపి కొప్పు సుకన్య భాష అధ్యక్షతన సామాజిక తనిఖీ(ఓపెన్ ఫోరం) నిర్వహించారు. గత కొద్ది రోజులుగా సామాజిక తనిఖీ బృందం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కూలీల వివరాలు, పనుల వివరాలు, పని గుర్తింపు సంఖ్య, నిధుల మంజూరు తదితర విషయాలను గురించి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్‌డివో నీరజ, లోకాయుక్త అధికారి సునీత, విజిలెన్స్ అధికారి కొండయ్యలు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ ఏఈల ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ సిబ్బంది మండలంలో సుమారు రూ. 10 కోట్లకు సంబంధించిన పనులపై పూర్తి వివరాలను, జరిగిన అవకతవకల గురించి సమగ్రంగా సమావేశంలో చర్చించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కూలీలు ఓపెన్ ఫోరంకు రాకపోవడంతో ఎంపిపి సమావేశాన్ని కొద్దిసేపు వాయిదా వేసి పున:ప్రారంభించారు. ఉపాధి హామీ కూలీలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులంతా హాజరు కావాల్సి ఉండగా ఎవరూ హాజరు కాలేదు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కూలీలను సమావేశానికి రప్పించడంలో వారిని భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శులు తీరు మార్చుకోవాలని, భాధ్యతగా నడుచుకోవాలని వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, ఎస్ఆర్‌పి వెంకన్న, ఈసీ శివశంకర్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న కొడంగల్ బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్,అగష్టు 30ప్రభాతవార్త**

రాష్ట్ర గనులు,భూగర్భ,సమాచార శాఖమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రి మహేందర్‌రెడ్డికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్‌లు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ గనుల శాఖ మంత్రిగా పట్నం మహేందర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,కోట్ల యాదగిరి,మహేందర్‌రెడ్డి,బాబర్ తదితరులు కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే మర్రిపై పోలీసులకు ఫిర్యాదు

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులను అనుచిత వ్యాఖ్యలు, తీవ్ర పదజాలంతో దుర్భుషలాడడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ సమక్షంలో పార్టీ అసెంబ్లీ కార్యదర్శి అలీమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికార అహంకారంతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాట్లాడడం సబబుకాదని వారు అన్నారు. కార్యక్రమంలో జంగయ్యగౌడ్, కృష్ణా యాదవ్, మహేశ్, సురేష్, పాతకోట రాజు, వస్పుల సురేష్, జంతుక మహేశ్ తదితరులు ఉన్నారు.



ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:**

18ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకుని ఓటుహక్కును వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ ఆర్డిఓ శ్రీనునాయక్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానమని, ఓటుహక్కును వినియోగించుకున్నప్పుడే సమాజంలో ఆశించిన విధంగా మార్పులు చోటుచేసుకుని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఆమనగల్లు తహశీల్దార్ లలిత, ఎంపీడీఓ ఫారూఖ్‌హుస్సేన్‌లతో కలిసి శ్రీనునాయక్ ఆమనగల్లు పట్టణంతోపాటు శంకర్‌కొండ గ్రామంలో బుధవారం పర్యటించారు. ఆమనగల్లు పట్టణంలోని షిర్డిసాయి ఆలయం ఎదురుగా ఉన్న చెంచు కాలనీలోని ప్రజలను కలుసుకుని ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. అనంతరం శంకర్‌కొండతండాలో పర్యటించి అక్కడ చెంచులకు అవగాహన కల్పించారు. పలువురు చెంచులకు ఓటర్ లిస్టులో పేరు లేకపోవడం గుర్తించి వారికి ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే బిఎల్ఓలను ఆదేశించారు. ఓటు కోసం ఎవ్వరైన బెదిరింపులకు పాల్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చెంచుకాలనీలో నెలకొన్న పలు సమస్యలను చెంచు సంఘం రాష్ట్ర నాయకులు మండ్లి రాములు అధికారుల దృష్టికి తీసుకుపోయారు.



చెంచుకాలనీవాసులతో మాట్లాడుతున్న ఆర్డీఓ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

## స్వచ్ఛ నందిగామగా తీర్చిదిద్దుకుందాం

-రహదారి విస్తరణలో పురాతన భవనం కూల్చివేత

-ఉప్పల కుటుంబ సభ్యులను అభినందించన సర్పంచ్



పురాతన భవనం కూల్చివేతలో పాల్గొన్న సర్పంచ్ వార్డు సభ్యుల దృశ్యం

**నందిగామ ఆగస్టు30,ప్రభాతవార్త :**
బటర్‌ప్లై రోడ్డు విస్తరణలో భాగంగా నందిగామ నడి మధ్యలో మేకగూడ వైపువేళ్లే రహదారిపై ఉన్న 90 ఏళ్ల నాటి పురాతన భవనాన్ని నెలమట్టం చేశారు. అందరూ బాగుండాలి.. అందులో మేముం డాలనే సామాజిక దృక్పథంతో ఉప్పల కుటుంబ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎళ్ల నాటి పురాతన భవనాన్ని దగ్గరుండి జేసిబి సహాయంతో కూల్చీవేసి టిప్పర్లతో మట్టిని తరలించారు. ప్రముఖ సామాజిక వేత్త ఉప్పల వెంకటేశం గుప్త కుటుంబ సభ్యులకు చెందిన ఇంటిని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి కొరిక మేరకు వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా రహదారి విస్తరణలో తొలగించడం గర్వకారణమని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులు ఉప్పల కుటుంబ సభ్యల తీర్మానంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. నందిగామ మహత్మగాంధీ విగ్రహం నుండి మేకగూడ వేళ్లే బైపాస్ 44వ జాతీయ రహదారి వరకు హైటెక్ హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం పనులు వేగవంతమైయ్యాయి. స్వచ్ఛ నందిగామ కోసం రహదారి విస్తరణ ,అభివృద్ధి పనులకు సహకారమందిస్తున్న గ్రామస్థులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ యాదవ్, డైరెక్టర్ దార సురేష్, ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఉప్పల నరేష్, బి. లింగం, విజయ్, అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక సేవలో...నాగరకుంట నవీన్ రెడ్డి

### -రూ.8 లక్షలు భారీ విరాళం అందజేత

**నందిగామ ఆగస్టు30,ప్రభాతవార్త :** సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంలో ఆపరచాణుక్యునిగా పేరొందిన మాజీ జడ్పివైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి ఆధ్యాత్మిక సేవలో ముందుకు సాగుతూ జనం గుండెల్లో చరగని ముద్ర వేసుకుంటున్నారు. నందిగామ మండలం మొదళ్ల గూడ గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి షాద్‌నగర్-రైతు కాలనీలో నిర్మించిన కొట మైసమ్మ దేవతా విగ్రహ్ ప్రతిష్టాపనకు రూ. 8లక్షలు ఆలయ కమిటీకి అందజేశారు. బుధవారం జరిగిన విగ్రహ్ ప్రతిష్టాపన కార్యక్రమం నవీన్ రెడినడ నేతృత్వంలో కొనసాగడంతో కొత్త చరిత్రకు నాంది పలికినట్లయింది. నవీన్ రెడ్డి పిలుపుమేరకు నందిగామ మండలంలోని ఆయా గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, నవీన్ రెడ్డి యువసేన అభిమానులు, రాజకీయ ప్రముఖులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

## హనుమాన్ దేవాలయానికి ఉప్పల విరాళం



**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామ పంచాయతీలోని అసంపూర్తి హనుమాన్ దేవాలయానికి ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా 17వేల రూపాయల చెక్కును జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాత కొటతండా వార్డు సభ్యులు శ్రీను, గోపి, ధర్మ, పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



శంకర్‌పల్లి మండలంలోని గోపులారం పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపిడిఓ వెంకయ్య భూమి పూజ

**శంకర్‌పల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపిడిఓ వెంకయ్య అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని గోపులారం గ్రామంలోని పాఠశాలలో రూ.6 లక్షల వ్యయంతో చేపట్టే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, ఈఓఆర్డీ గీత, ఏపిఓ నాగభూషణంతో కలిసి బుధవారం ఎంపిడిఓ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను చేపడుతున్నామని అన్నారు. అలాగే గోపులారం గ్రామంలో డ్రైయినేజీ పనులను కూడా సర్పంచ్, వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు శివలీల శ్రీనివాస్, వెంకటరెడ్డి, సురేందర్, రమేష్, సరిత, సత్యం, రాంచందర్, స్కూల్ హెడ్ మాస్టర్ ఆశీర్వాదం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యాదయ్యను కలిసిన అరుణోదయ యూత్ క్లబ్ ప్రతినిధులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి అరుణోదయ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జూలకంటి పాండురంగారెడ్డి, క్లబ్ సభ్యులతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిశారు. క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు. నాయకులు సాత ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, రాజ్‌కుమార్, రఘునందన్‌రెడ్డి, అతీక్, ఏజాస్, ప్రణీత్‌కుమార్, చిన్న, రాంపాల్, సంజీవ భాస్కర్, హబీబ్, మహేందర్ క్లబ్ సభ్యులు వాజిద్, సంతోష్ గౌడ్, సురేష్ విక్రమ్ రెడ్డి, అభిలాష్, బాలకృష్ణ, చారి, గిరి, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన అరుణోదయ యూత్ క్లబ్ ప్రతినిధులు

# సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



ఆమనగల్లులో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:**
తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం ఆందోళన చేపట్టారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసనకారులు ప్లేకార్డులు ప్రదర్శించి తమ డిమాండ్‌లపై నినదించారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని కస్తూరి భాగాంధి పాఠశాల ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ కోశాధికారి సాయి కుమార్ హాజరైనారు. నిరసనకారులు నల్లబ్యాడ్జులు ధరించి బతుకమ్మలను పేర్చి ఆడిపాడి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులు చాలీచాలని జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా ఏళ్ళ తరబడిగా పనిచేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలన్నారు. అంతేకాకుండా మినిమం టైం స్కేల్, ఆరోగ్య భద్రత భీమా, 10లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు నినదించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పద్మజ్యోతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు షేక్ అహ్మద్, కిషన్‌నాయక్, మల్లేశ్, ధనలక్ష్మి, శోభ, పరమేశ్వరి, చంద్రకళ, రాధ, బుజ్జి, దేవి, మహేశ్వరి, చంద్రమణి, లక్ష్మమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**యాచారం, ఆగస్టు 30 ప్రభాతవార్త**
రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని దేశంలోని వంట గ్యాస్‌పై రూ. 200, ఉజ్వల గ్యాస్‌పై రూ. 400 తగ్గించడంతో బుధవారం యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రీ మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 20, 30 పెంచితేనే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెలు తెచ్చి ప్రధాని మోదీ చిత్రపటాన్ని దగ్దం చేశారని, ప్రస్తుతం ధరలు తగ్గించిన సందర్బంగా మోదీ చిత్రపటానికి ఎందుకు పాలాభిషేకాలు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కీజ్‌గూడ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఉపాధ్యక్షులు పత్తి రాజు, విష్ణురెడ్డి, గౌర లక్ష్మణ్, కార్యదర్శి గొరిగె హరికృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, నారిమళ్ల రమేష్, సంతోష్ గుప్తా, తడకమళ్ల వేణు, బీజెవైఎం ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీనాథ్, బిజెవైఎం కార్యదర్శి బన్నే శివ, నాయకులు భాష, పాండు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట మినీస్టేడియంలో విజేతలకు బహుమతుల ప్రదానం



శామీర్‌పేట మినీస్టేడియంలో జరిగిన క్రీడాపోటీల విజేతలకు బహుమతులను అందజేసిన శామీర్‌పేట పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ మునీందర్, పాల్గొన్న శామీర్‌పేట జోనల్ సెక్రటరీ సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, పలువురు పిఇటిలు, విద్యార్థులు

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త**
శామీర్‌పేట మినీస్టేడియంలో గత మూడు రోజుల నుంచి ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శామీర్‌పేట జోనల్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీలలో పాల్గొన్న ఎస్‌జిఎఫ్ శామీర్‌పేట జోనల్ స్థాయి క్రీడాకారుల పోటీల విజేతలకు బహుమతులను శామీర్‌పేట పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ మునీందర్ విచ్చేసి బహుమతులను అందజేశారు. మూడు రోజుల పాటు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు అండర్-14, అండర్-17 బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. శామీర్‌పేట జోన్ పరిధిలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగ నిలిచిన టీమ్‌ల క్రీడాకారులు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శామీర్‌పేట జోనల్ సెక్రటరీ సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటిలు) గోపాల్‌చారి, వరలక్ష్మి, శ్వేత, నాగలక్ష్మి, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్, ప్రైవేట్ పాఠశాలల పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా ముదిరాజ్ మహాసభ సంఘం



నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యవసర వస్తువులు అందిస్తున్న ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన సుదర్శన్, అండాల దంపతుల కూతురి వివాహం నిచ్ఛమైయింది. దీంతో బుధవారం ఆ కుటుంబానికి ఆసరగా ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు నిలుస్తూ 8 బస్తాల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు అంచరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహారాజ్ సంఘం నాయకులు ఆ కుటుంబానికి ఆసరగా నిలబడటంతో పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఆడపిల్ల పెళ్లికి అందరు కలిసి రావడం చాలా సంతోషంగా ఉందని ఆ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాల్‌రాజ్‌ముదిరాజ్, యువత అధ్యక్షుడు మంగ మధు, మండల యువత విభాగం అధ్యక్షుడు బుడ్డ నర్సింహ్మ, తాలూకా ప్రధాన కార్యదర్శి సంద శ్రీను, శ్రీధర్‌వర్మ, మదన్‌మోహన్, తంగేళ్ల పల్లి శంకర్, మంగ ఆశోక్, పిట్టల అంజయ్య, గుడాల గిరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్



ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని షాబాద్ మండల కేంద్రంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవగా జరుపుకున్నారు. ఈసందర్భంగా షాబాద్ ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్, ఎంపీడీవో అనురాధలకు రాఖీలు కట్టారు. ఈసందర్భంగా బీకే మంజుల మాట్లాడుతూ.... జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషంగా ఉండి ముందుకు నడివాలన్నారు. సోదరి, సోదరుల అనుబంధానికి గుర్తు రక్షాబంధన్ అని వివరించారు. ఆత్మ పరమాత్మ గురించి అందరికి క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో బికె దేవి, పోలీస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**-ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షబంధన్....**
ఏబీవీపీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రవీణ్, వినయ్, సాయికిరణ్, ప్రశాంత్ ఉన్నారు.

## దివ్యాంగుల వైద్యఖర్చులకు మంత్రి ఆర్థిక సహాయం



చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 30. ప్రభాతవార్త :**
దివ్యాంగుల వైద్య ఖర్చులకు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకున్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన బుడుగ జంగాలు ఎస్ జంగయ్య, పి. దుర్గయ్యలకు జర్మన్ టెక్నాలజీతో ఏర్పాటు చేసే కృత్రిమ కాలు కోసం ఒక్కోరికి రూ. 1.25 లక్ష చొప్పున ఇద్దరికి కలిపి రూ, 2.50 లక్షల చెక్కును మంత్రి తన క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తున్నదని, తనవంతు సహాయంగా వారి ఆరోగ్యం కోసం ఈ చెక్కును అందజేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజి సర్పంచ్ జగన్‌రెడ్డి, వార్డు సభ్యులు సుదర్శన్‌రెడ్డి, సంతోష్ బాను, రాజగోపాల్‌రెడ్డి, శివకుమార్, యుగపతి, సాయికుమార్, శిగ్నేష్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

**కొడంగల్, అగస్టు 30ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాధమిక పాఠశాలకు మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్ సౌండ్ సిస్టంను వితరణ చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్దుల ప్రార్ధనా సమయంలో అవసరపడే సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ మాట్లాడుతు విద్యార్దులంతా చక్కగా చదివి ఉన్నత స్ధాయికి ఎదగాలని అన్నారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం క్రాంతికుమార్ మాట్లాడుతు విద్యార్దుల ప్రార్ధనా సమయంలో అవసరమైయ్యే సౌండ్ సిస్టం అందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చెర్మేన్ పిట్ల అంజనేయులుతో పాటు విద్యార్దులు పాల్గొన్నారు.



పాఠశాలకు సౌండ్ సిస్టంను అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్

## మండల డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రసన్నలక్ష్మి బాధ్యతలు

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
శామీర్‌పేట మండల డిప్యూటీ తహసీల్దార్‌గ ప్రసన్నలక్ష్మి నియమితులై బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆమె శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంకు విచ్చేసి మండల డిప్యూటీ తహసీల్దార్‌గ ప్రసన్నలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఆమె జిల్లా కలెక్టరేట్‌లోని సివిల్‌సప్లయి కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గ విధులు నిర్వహించి శామీర్‌పేట మండల డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై వచ్చారు. గతంలో పనిచేసిన మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి పధోన్నతి పొంది ఉప్పల్ మండల తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో శామీర్‌పేట మండల డిప్యూటీ తహసీల్దార్‌గ ప్రసన్నలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

**IN THE COURT OF HON BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MALKAJGIRI-MEDCHAL DISTRICT : AT APEL BUILDING, KUSHAIGUDA**
**O.S. No. 230 Of 2022**
Between :
Indian Overseas Bank, Branch : Alwal
**...Plaintiff Bank**
**AND**
M/s Athota Bros & Another
**...Defendants**
To
1. M/s Athota Bros., Rep. by its Proprietor Athota Raja Sunil, S/o Not Known, Aged : Major, Occ : Business, Office : Plot No.46, Street No.7, Gayathri Nagar, Keesara (V) & (M), Medchal-Malkajgiri District - 500 040.
2. Athota Raja Sunil., Proprietor M/s Athota Bros., Aged : Major, Occ : Business, Office : Plot No.46, Street No.7, Gayathri Nagar, Keesara (V) & (M), Medchal-Malkajgiri District - 500 040. (Also permanent R/o H.No.C-25, B Blocks, Malakpet, Hyderabad-36.)
Please take notice that the Plaintiff Bank has filed the above Suit for recovery of Rs.6,09,407/- against both of you. The Hon ble Court was pleased to order for Paper Publication for your appearance. You are therefore directed to appear either in person or through Advocate on **26.09.2023** at 10.30 a.m., before Hon ble **Principal Senior Civil Judge, Medchal-Malkaj giri District, at APEL Building, Kushaiguda**, without fail or else the matter would be decided ex-parte.
BY ORDER OF THE COURT
**Sd/-ARCOT SRINIVAS.,**
Advocate
**H.No.16-11-20/4D, Saleemnagar Colony, Malakpet, Hyderabad-500 036.**
Counsel for Plaintiff Bank
**Cell No.9848974469**

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, ఆగస్టు 30,ప్రభాతవార్త :**
ఫరూఖ్‌నగర్, కొందుర్గు మండలాల్లోని ఆగిర్యాల, రామేశ్వరం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యేయ అంజయ్యయాదవ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... పార్టీలో విధేయతగా పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని, పార్టీ అభివృద్ధికి, నియామాలకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు. పాత కొత్త అందరు కలిసి పార్టీకోసం పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఫరూఖ్‌నగర్ మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం వంట గ్యాస్ సిలిండర్ రేటు తగ్గించిన మోడీ



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మోడీ

**కొత్తూర్, ఆగస్టు 30. ప్రభాతవార్త :**
దేశ ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని బీజేపీ పాలిత కేంద్ర ప్రభుత్వం గృహపయోగ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినందుకుగాను కొత్తూర్ మండల కేంద్రంలో బీజేపీ కొత్తూర్ పురపాలిక అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, అందువల్లే హెచ్చుతగ్గులకు లోన్ అవుతున్న ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన కింద గ్యాస్ సిలిండర్ల కనెక్షన్లను పొందిన పేద ప్రజలకు వెలుసుబాటు కల్పించేందుకు ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై 200 తగ్గిచడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ శేఖర్‌గౌడ్, బీజేవైఎం గణేష్, ఉపాధ్యక్షులు జగన్‌గౌడ్, నాగని ప్రవీణ్, సందీప్‌సింగ్, నాగని కుమార్, శ్రీశైలం, అప్ప, చింటు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు



అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ సీజ్

**కొత్తూర్, ఆగస్టు 30. ప్రభాతవార్త :**
ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కొత్తూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూముల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని త్రవ్వి తరలిస్తున్నారని సిద్దాపూర్ గ్రామ వీఆర్ఏ శ్రీశైలం ఫిర్యాదు మేరకు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని త్రవ్వి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న వ్యక్తులు పూర్ణచందర్, వెంకటేష్‌లపై కేసు నమోదు చేసి సంబంధించిన రెండు మట్టి టిప్పర్‌లను స్వాదీనపర్చుకుని కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామని ఇన్స్పెక్టర్ కె. శంకర్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా మట్టిని త్రవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ శంకర్‌రెడ్డి తెలిపారు.

## క్రీడలు పోటీతత్వాన్ని పెంచుతాయి

- కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి.



గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ, తదితరులు

**షాద్‌నగర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
విద్యార్థులు, యువకులు క్రీడలు ఆడటం వల్ల మంచి క్రమశిక్షణ, పోటీతత్వం పెరుగుతుందని, తద్వార ఉన్నతమైన స్థానంలో స్థిరపడటానికి ఉపయోగపడుతాయని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి అన్నారు. బుధవారం కేశంపేట మండల కేంద్రంలోని జడ్పీటీసీహెచ్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా తీసుకొని మరింత ఉన్నతంగా రాణించడానికి కృషి చేయాలని ఆమె క్రీడాకారులకు సూచించారు. క్రీడాలు ఆడటం వల్ల మనలో పోటీతత్వం పెరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచి టి. వెంకట్‌రెడ్డి, ఎంఈఓ మనోహార్, హెచ్ఎం రసూల్, ఆదర్శ విద్యాయలం ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, పీఈటీ యాదయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**చౌడాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగరంపల్లి రామయ్య మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, రమోహన్ శర్మ, సత్యకుమార్, గణేష్, రాము, పాల్గొన్నారు.



## పౌర హక్కులపై అవగాహన అవసరం

### -పౌర హక్కులకు భంగంకలిగిస్తే శిక్షార్హులు



పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

**ధారుర్ ఆగస్టు30,ప్రభాతవార్త :**
రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో బుధవారం పంచాయతీరాజ్ శాఖ,ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టిన హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు.హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్య చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని,అన్ని కులాల వారితఓ సోదరభావంతో మెలగాలని ఆయన సూచించారు.కుల,మత వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం సోదరి భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ నవీన,ధర్మపూర్ సర్పంచ్ అనిల్,ఎస్సీ,ఎస్టీ సంక్షేమశాఖ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## పరిగిలో మళ్లీ గెలుపు ఎమ్మెల్యే మహేష్ రెడ్డిదే

### -జడ్పీటిసి రాందాస్ నాయక్

**చౌడాపూర్ ఆగస్టు30,ప్రభాతవార్త :**
వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటామని నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలే మహేష్ రెడ్డిని మళ్లీ గెలిపిస్తాయని ఉమ్మడి మండల జడ్పీటిసి రాందాస్ నాయక్ పత్రికా ప్రకటనలో తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,పేద కుటుంబాలకు అందేలా నిరంతరం కృషి చేస్తున్నాడని నియోజకవర్గంలోని చౌడాపూర్ మండల ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని పరిగి నియోజకవర్గ మండల ప్రజలు రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తారని రాందాస్ అన్నారు. జడ్పీటిసి రాందాస్ మాట్లాడుతూ...అన్నం పెట్టే రైతన్నలకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం రైతు చనిపోతే రైతు కుటుంబ సభ్యులకు రైతు బీమా పథకం ద్వారా రూ.5లక్షలు అందించి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు అండగా నిలిచారని మిషన్ కాకతీయ ,మిషన్ భగీరథ,దళిత బంధు బిసి బంధు, గృహలక్ష్మీ,ఆరోగ్య లక్ష్మి,కళ్యాణలక్ష్మీ, షాదీమూబారాక్,కెసిఆర్ కిట్ క్రీడా మైదానాలు అనేక పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుందని,రాష్ట్రంలోనూ మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే అధికారమని అన్నారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా పరిగిలో గులాభీ జెండే అని రాందాస్ అన్నారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

### -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి భాగ్యనగర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
ప్రణాళికా బద్ధంగా కాలనీలను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీలో బుదవారం కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..కాలనీలో అండర్ డ్రైనేజి,ఎస్‌టిపి నిర్మాణానికి రూ.1.60 కోట్లను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.వారం రోజుల్లో అండర్ డ్రైనేజి,ఎస్‌టిపి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామినిచ్చారు.ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు.వచ్చే సంవత్సర కాలంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాంలోని యువతకు 20వేల ఉద్యోగాలు రానున్నట్లు చెప్పారు.మున్సిపల్ వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి మాట్లాడుతూ...ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో భాగ్యనగర్ కాలనీలో అండర్ డ్రైనేజి,ఎస్‌టిపి నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు.ముందుగా ఎమ్మెల్యేను కాలనీ వాసులు శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### -తహసీల్ధార్ వెంకటేష్,ఎంపిడిఓ వెంకన్నగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్ధార్ వెంకటేష్.

**బొంరాస్‌పేట్,ఆగస్టు30,ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బొంరాస్‌పేట్ మండల తహసీల్ధార్ వెంకటేష్,డిఎల్‌పిఓ శంకర్‌నాయక్,ఎంపిడిఓ వెంకన్నగౌడ్,ఎంపిఓ పాండునాయక్ అధికారులు,బిఎల్ఓలతో ఓటరు నమోదు సమావేశంను నిర్వహించారు.రానున్న ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు.వివిధ కారణాలతో తొలగింపు,ఓటరు లిస్టులో సవరణలు చేసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో బిఎల్ఓలు సెప్టెంబర్ 19వ తేది వరకు నమోదు చేసుకోవాలన్నారు.ఫారం-6,7,8లపై దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో చాటింపు, మహిళ సంఘాలు,యవజన సంఘాలతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ మల్లికార్జున్,ఆర్ఐ రవిచారి,ఎపిఎం అంజయ్య,పాల్గొన్నారు.

## పొలంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**దౌల్తాబాద్, ఆగస్టు 30 ప్రభాతవార్తః**
పంట పొలంలో విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి చెందాడు. దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కుర్వ పుల్లప్ప (48) ఎప్పటి మాదిరిగా బుధవారం తన పొలంలో పశువుల మేత కోసం వెళ్లగా పొలంలోని బోరు బావి దగ్గర పైకి తేలి పడి ఉన్న విద్యుత్ తీగను గమనించకపోవడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుడి భార్య అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బిఆర్ఎస్ టికెట్ ఇతర నాయకులు ఎలా నిర్ణయిసారు?

**-అసమ్మతి అంటూ..బిజెపి,కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తారా?**
**-స్థాయి మరిచి మాట్లాడడం విడ్డూరం**
**-విలేకరుల సమావేశంలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు30,ప్రభాతవార్త :**
కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో లేని వారు అసమ్మతి అంటూ సమావేశాలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ఈ నెల 29న తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గేటు సమీపంలో గల పద్మా గార్డెన్‌లో కొంత మంది బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి అంటూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌పై విమర్శలు గుప్పించారని వారంత బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారని వారు కల్వకుర్తి టికెటు గురించి మార్చాలని సమావేశం కావటం విడ్డూరమన్నారు.వారంతా గతంలో బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చారని,ప్రస్తుతం అయోమయానికి గురై టికెట్ మర్చాలని అంటుండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.అనంతరం ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...నిన్న జరిగిన సమావేశంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా పాల్గొని బిఆర్ఎస్ టికెట్ అపటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.2014 ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు టికెట్ రాగ బాలాజీ సింగ్ స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేశాడని,అప్పుడు బిఆర్ఎస్‌కు ఎందుకు వ్యతిరేకంగా పనిచేశాడని ఆయన విమర్శించారు.ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో నాగర్ కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్‌గా ఎన్నిక కాబడ్డడని, ప్రస్తుతం అసమ్మతి అంటూ కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల,కడ్తాల, తలకొండపల్లి మండలంలో తిరిగి ఇతర పార్టీల నాయకులతో కుమ్మక్కై పనిచేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తిని అభివృద్ధికి 300కోట్ల రూపాయాలు సిఎం ప్రత్యేక చొరవతో తీసుకోచ్చారని ఆయన అన్నారు. రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహా మాట్లాడారు...అసమ్మతి మిటింగ్‌లో 90శాతం మంది ఇతర పార్టీల నాయకులని వారందరూ ఎవ్వరికి బిఆర్ఎస్‌లో సభ్యత్వాలు లేవని ఆయన విమర్శించారు.అసమ్మతి సమావేశంలో పాల్గొన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ఉన్న చిత్రాన్ని విలేకరులకు చుపిస్తూ విమర్శించారు. కల్వకుర్తిలో ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను 10వేల మెజార్టీతో గెలుపించుకోనున్నట్లు రాష్ట్రంలో సిఎం కెసిఆర్ మూడో సారి ప్రమాణం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్ ,తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకం శేఖర్,మాజీ సర్పంచ్‌లు రాములు,యాదయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్,మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు నూకం వెంకటయ్య,నాయకులు సత్యం ,చిన్న హరిమోహన్ రెడ్డి,ముదిరాజ్ నాయకులు యాదయ్య, కుమార్,దేవాలయ కమిటీ చైరనమన్ శ్రీశైలం యాదవ్, సజ్జుపాష, యాదయ్య, మధు,మల్లేష్,యాదయ్య, నర్సింహ్మా, పాండు, జంగయ్య, తదితరులు ఉన్నారు.

# సిఎం కెసిఆర్ చేవెళ్ల ఎమ్మెల్యే టికెట్‌పై మరోసారి పరిశీంచాలి

**-కుటుంబ పాలనతో ప్రజలను దోచుకుంటున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య**
**-కాళ్లు మొక్కి టికెట్ తెచ్చుకున్న యాదయ్యను ఇంటికి పంపడం ఖాయం**
**-నవాబ్‌పేట్ మండల వైఎస్ ఎంపిపి బందయ్యగౌడ్ డిమాండ్**



చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నవాబ్‌పేట్ మండల వైఎస్ ఎంపిపి బందయ్యగౌడ్

**చేవెళ్ల ఆగస్టు 30, ప్రభాతవార్త**
చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు చేవెళ్ల ఎమ్మెల్యే టికెట్‌ను ఇవ్వడంపై సిఎం కెసిఆర్ మరో సారి పరిశీలించాలని నవాబ్‌పేట్ మండల వైఎస్ ఎంపిపి బందయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్‌గౌస్, సీనియర్ నాయకుడు సాయికుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు వేమారెడ్డి, రాములు, సర్పంచ్ నవనీత, ఎంపిటిసి తేజస్వీని రామక్రిష్ణారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబ్‌పేట్ మండల వైఎస్ ఎంపిపి బందయ్యగౌడ్ మాట్లాడుతూ కుటుంబ పాలన సాగిస్తూ అమాయక ప్రజలను దోచుకుంటూ తమ అనుచరులపై దాడులు చేస్తూ, అక్రమ కేసులను పెట్టిస్తూ వేదింపులకు గురిచేస్తున్న యాదయ్యకు టికెట్‌ను ఇవ్వడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఏమ్మెల్యే కాలె యాదయ్య నియంత పాలనను సాగిస్తున్నాడన్నారు. దళితబందు, బిసి బందుల్లో పెద్దమొత్తంలో డబ్బులు తీసుకుని తన అనుచరులకు ముట్టజెప్పుతున్నాడన్నారు. నవాబ్‌పేట్ మండలంలో దళితులను ఎక్కడిక్కడ అణిచివేస్తూ, దళితులపైననే అక్రమ కేసులను పెట్టిస్తున్నాడన్నారు.తన కుబంబలో నలుగు పదవుండటంతో అభివృద్ధిపై ప్రశ్నించిన నాయకులపై అక్రమంగా కెసులను పెట్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసిన వారికి పార్టీ సభ్యత్వం పుస్తకాలు కూడ ఇవ్వడంలేదన్నారు.ఎమ్మెల్యే యాదయ్యను వ్యతిరేకించిన వారిని టార్గెట్ చేసి తన అలనుచరులతో దాడులు చేయిస్తున్నారన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలె యాదయ్యకు నలుగురు చంచాలుగా ఉంటూ చాటిలు చేప్పుతూ వారిపబ్బం గడుపుకుంటున్న వారి మాటలను నమ్మి అమాయకులపై దాడులు చేయింపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.రానున్న ఎనిన్నికల్లో చేవెళ్ల ఏమ్మెల్యే కాలె యాదయ్య ఓడిపోవడం ఖాయమన్నారు. సిఎం కెసిఆర్ చేవెళ్ల టికెట్ విషయంలో మరో సారి సర్వే చేయించాలన్నారు. జనం కోసం పాటుపడుతున్న మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నంకు టికెట్‌ను గెలుపుఖాయమన్నారు. దళితులను ఎదుగకుండా యాదయ్య కుట్రలు చేస్తున్నాడని, దళిత వ్యతిరేకిగా నియోజకవర్గంలో పెరుందన్నారు. గ్రామాలల్లో పూర్తి స్థాయిలో ప్రజల అభిప్రాయం తీసుకుని టికెట్‌ను ఇవ్వాలన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలె యాదయ్య అవినీతి అక్రమాలు, దౌజన్యాలపై విచారణ చేపించాలన్నారు. గతంలో స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటి చేసిన సర్పంచ్‌లు,ఎంపిటిసిల నుండి డబ్బులను వసూలు చేశాడన్నారు. తామే పెద్ద మొత్తంలో డబ్బులను ఇచ్చామని, డబ్బులిచ్చిన విషయంను ఎక్కడ ఎవరి ముందు ఇచ్చామో కూడ చేబుతామన్నారు.నవాబ్‌పేట్ మండలంలోని గ్రామాలను అభివృద్ది చేయాల్సింది మర్చిపోయి కేవలం తన సోంత గ్రామమైన చించల్‌పేట్ గ్రామంలో మాత్రం 3 కోట్లు అభివృద్ది పనులు చేసుకున్నారన్నారు. అయన సోంత గ్రామంలో తప్పా ఎక్కడ అభివృద్ది జరుగలేదన్నారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలె యాదయ్య కాళ్లు మొక్కి మెట్టెలు మాయం చేసే రకమన్నారు. అమాయక ప్రజలపై దాడులకు పాల్పడుతున్న యాదయ్యపై అదిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఇంకా సమయం ఉన్నందున టికెట్ విషయంలో అధిష్టానం పూర్తిగా అలోచన చేయాలని, గ్రామ స్థాయిలో ప్రజలందరి అభిప్రాయం తీసుకుని టికెట్‌ను ఇవ్వాలన్నారు.కాళ్లు మొక్కి టికెట్‌ను తెచ్చుకుని నియోజకవర్గంలో తప్పుడు ప్రచారం చేసుకుంటున్న యాదయ్యకు రానున్నఎన్నికల్లో ప్రజలే తగినగుణపాఠం చేబుతామరన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపాల్, పెంటయ్య, నాయకులు రామలక్ష్మణ్, శేఖర్‌రెడ్డి, ఎండి బషిర్, అశోక్, రవీంర్‌గౌడ్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ హయాంలోనే సుస్థిర పాలన



ఆమనగల్లులో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ శ్రేణులు, మహిళలు

**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:**
నరేంద్రమోడీ పాలనలోనే దేశం అన్ని రంగాలలో వేగవంతంగా అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్‌లు అన్నారు. ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ అనేక సాహసోపేతమైన సంస్కరణలు తీసుకువచ్చి భారత దేశం కీర్తిప్రతిష్టతలను విశ్వవ్యాప్తం చేశారన్నారు. వంటగ్యాస్ ధరలు రూ. 200, ఉజ్వల సిలిండర్ వినియోగదారులకు రూ.400 తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ ఆధ్వర్యంలో మధ్యతరగతి మహిళలతో కలిసి బీజేపీ శ్రేణులు మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి రాంపాల్‌నాయక్, దుర్గయ్య, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్‌లతో పాటు పలువురు బీజేపీ శ్రేణులు హాజరైనారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేదల పక్షపాతిగా పాలన కొనసాగిస్తున్నదని కొనియాడారు. డబుల్ ఇంజన్ సర్కారుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 70ఏళ్ళ స్వతంత్ర్యదేశంలో ఎన్డిఏ పాలన ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో దుడ్డు కృష్ణయాదవ్, కోఆప్షన్ మెంబర్ మేడిశెట్టి శ్రీధర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కండెసాయి, ఎర్రవోలు రాజు, విష్ణుచారి, రవిరాథోడ్, నాగిళ్ళ బుచ్చయ్య, పద్మప్రశాంత్, హనుమంతు, సీతారాం, జితేందర్, శేఖర్, రవి, పత్యానాయక్, రాంపాల్ తదితరులు ఉన్నారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలి

### - టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప పిలుపు

**షాద్‌నగర్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :**
ఉపాధ్యాయ వృత్తిలోని పలు అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని, అందుకు నిరసనగా యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున తరలి రావాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటప్ప పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... సీపీఎస్ అమలు అయిన సెప్టెంబర్ 1 బ్లాక్ డే అని ఆరోజునే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధికసంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా జులై 1 నుంచి రెండవ పీఆర్సీ అమలు చేయాలని, వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ వారికి తక్షణమే ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు బదిలీలు వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు. అదేవిధంగా తదితర సమస్యలను పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.వెంకటయ్య, కె.కిషన్ చౌహాన్, నర్సింలు, మండలాల నాయకులు వి.కృష్ణ, ఎల్.బాలయ్య, బాలకృష్ణ, మద్దిలేటి, సాయన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు.

## కులమతాలకతీతంగా కలిసి మెలిసి జీవించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 30. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ గీత భాగ్యరెడ్డి అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సమాజంలో ఎవరిని తక్కువ చేయకుండా కులమతాలకతీతంగా కలిసి మెలిసి జీవించాలని అన్నారు. కుల వివక్షతను విడనాడి ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. దళితులు మంచి చదువులు చదుకుని ఉన్నతంగా ఎదిగాలని, చదవుతోనె గౌరవం లభిస్తుందని అన్నారు. వారిని చదువులో ప్రోత్సహించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎవరిని దూషించకుండ ఉండాలని, సమాజంలో ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఉందని తెలిపారు. గ్రామంలో ఐకమత్యంగా ఉండి ఆదర్శవంత గ్రామంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలజ, ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు గౌడ్, లంబాద సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్ నాయక్, ఎంపిడిఓ పద్మావతి, గ్రామ కో ఆప్షన్ సభ్యులు తులసి, గంగారామ్, నాయకుడు భాగ్యరెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీకర్‌రెడ్డి, తళిత కమిటి కన్వీనర్ వెంకటేష్, తళిత సంఘం నాయకులు స్వామి, శ్రీనివాస్, డేవిడ్, సదానంద్, ప్రేమ్, లచ్చయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం



బహుమతులు అందజేస్తున్న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని కరాటే మాస్టర్ నర్సింలు తెలిపారు. బుధవారం న్యూ మంగ్స్ కుంపు అండ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొందుర్గులో నిర్వహించిన కార్యక్రమంలో షాబాద్ మండలం ధ్యానహిత పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాయివెంకట్, కిషోర్, ప్రణవ్‌సందేశ్, ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ వేణు, గౌతం, ప్రవీణ్, మూడవ బహుమతి బ్రౌన్ మెడల్ చైతన్య, చరణ్‌లు బహుమతులు అందుకున్నారు. ఈసందర్భంగా కరాటే మాస్టర్ నర్సింలు మాట్లాడుతూ.... ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేకంగా కరాటేను నేర్పిస్తున్నామని, కరాటే లాంటి యుద్ధ విద్యలతో శారీరక దృఢత్వం కలుగుతుందని, పిల్లల ఆసక్తిని, నేర్చుకునే విధానాన్ని బట్టి తదనుగుణంగా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సుశాంత్, పీఈటీ రాజేందర్, ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ

### -ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌనేశ్వర్‌చారీ



పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు

**పెద్దేముల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
అన్నా చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ళ అనుబందానికి ప్రతీక రాఖీ పండుగని ఏబివిపి రాష్ట్ర కార్యావర్గ సభ్యులు మౌనేశ్వర్‌చారీ అన్నారు. ఆర్ఎస్ఎస్ పెద్దేముల్ ఖండ అధ్వర్యంలో బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్, స్వామి వివేకనందా, జూనియర్ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనేశ్వర్ చారీ మాట్లాడుతూ నీకు నేను రక్షా నాకు నువ్వు రక్షా అనే సొదరిసోదర భావంతో జరుపుకునేదే రక్షా బంధన్ అని అన్నారు. అన్నా చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ళ అనుబందాలకు ప్రతిరూపంగా రక్షాబంధన్‌ను జరుపుకుంటామని అన్నారు. దేశానికి, ధర్మానికి రక్షా అనే భావనను విద్యార్థులు చాటి చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల ప్రముఖ్ శ్రీకాంత్, ముఖ్య శిక్షక్ రాకేష్, వేదంచారీ, కార్తీక్, బాలు, అరున్, రిషి, పవన్, కిరన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జలశక్తి అభియన్‌పై అవగాహన



చౌదరిగూడలో జలశక్తి అభియాన్‌పై అవగాహేన కల్పిస్తున్న కళాకారులు,అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 30,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మబండలంలోని తూంపల్లి, చౌదరిగూడ గ్రామాల్లో జలశక్తి అభియాన్‌పై అవగాహేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం వర్షపు నీటిని వడిసిపట్టు అంటు కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షపు నీటి వల్లన కలిగె ఉపయోగాల గురించి ఎంపిడిఓ మహెష్‌బాబు వివరించారు. ప్రభుత్వం జలశక్తి అభియాన్ ద్వార వర్షపు నీటిని ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలను తెలిపారు. వర్షపు నీటిని సక్రమంగ వినియోగిస్తే భూగర్భ జలాలు పెంపొందించుకునేందుకు వీలుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, ఏపిఓ ప్రవల్లిక, అంగన్‌వాడి సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, రాఘసుధ, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,ఆగస్టు 30 ప్రభాతవార్త :**
మైసిగండి మైసమ్మ సన్నిధిలో ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం మైసిగండి మైసమ్మను దర్శించుకుని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిని పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతర మైసిగండి గ్రామంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించిన తీజ్ పండగ వేడుకల్లో పాల్గొని తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆమన్‌గల్లు మార్కెట్ కమిటి డైరెక్టర్ సురమల్ల సుభాష్, చంద్రశేఖర్‌రెడ్డి, సతీష్, కిరణ్, శ్రీరామ్, నాగిళ్ల తిరుపతయ్య, సుమన్‌నాయక్, శ్రీకాంత్, శేఖర్, మణికంఠ, మాదారం మహేష్‌గౌడ్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

## టిడిపి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

**బషీరాబాద్,ఆగష్టు 30,ప్రభాతవార్త:**
వచ్చే శాసనసభ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు చేవెళ్ల పార్లమెంట్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలిపారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో టి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు తన పూర్తి బయోడేటాను అందించినట్లు పేర్కొన్నారు.



బయోడేటాను అందిస్తున్న శ్రీనివాస్